

పొలాలకు నీరందక ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - మండపేట

పంట కాలువలకు నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండపేట క్యాంపు ఆఫీసులో ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజక వర్గంలో నీటి సమస్యలు ఉన్న నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు ఎంఎల్ఎకు వివరించారు. ఈ సందర్భంగా వేగుళ్ల మాట్లాడుతూ కష్టపడి పంట పండించే రైతులు పొలాలకు నీరు అందక ఇబ్బంది పడకూడదన్నారు. రెండు రోజుల్లో పొలాలకు కచ్చితంగా నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఇన్‌ఛార్జ్ ఇఇ రామకృష్ణ, రామచంద్రపురం డిఇ రమేష్‌లను ఆదేశించారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే శుక్రవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంఎల్ఎ వేగుళ్ల అధికారులను హెచ్చరించారు.

శిథిలావస్థలో ప్రభుత్వ కళాశాల భవనాలు

- విద్యార్థుల్లో ప్రాణభయం
- పట్టించుకోని యంత్రాంగం

ప్రజాశక్తి - ఆలమూరు

వందేళ్ల క్రితం కట్టిన భవనాలు.. కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. గోడలు బీటలు వారి శిథిలావస్థకు చేరాయి. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆలమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల... ఇప్పుడు ఆసరా కోసం ఎదురు చూస్తోంది. చుట్టుపక్కల 12 గ్రామాల పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఈ కళాశాలలో భవనాలు కూలి ప్రమాదం జరగక ముందే కూల్చివేసి కొత్తవి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న భవనంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలను షిఫ్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు.

కళాశాల నేపథ్యం ఇదీ..

పెదపళ్లకు చెందిన జమిందారు పటేల్‌ఖానా వెంకటరామస్వామి తన కుమారుడిని రామచంద్రపురంలో పంపించి చదివించేవారు. సామాన్యులు అంత దూరం పిల్లలను పంపి చదివించలేని భావించి, ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేస్తే వారికి ఉపయోగపడుతుందనే సదుద్దేశంతో తన సోదరుడు పటేల్‌ఖానా వెంకట సుబ్బారావుతో కలిసి అప్పటి ఆంగ్లేయ ప్రభుత్వాన్ని ఒప్పించి సుమారు 5.90 ఎకరాల పంటభూమిని ధారాదత్తం చేసి పాఠశాల ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు సైతం జీతాల నిమిత్తం 2.30 ఎకరాలు దానంగా ఇచ్చారు. అలా హర్రింజ్ మిడిల్ స్కూల్‌గా వందేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పాఠశాల తరువాత దినదినాభివృద్ధి చెంది ఉన్నత పాఠశాలగా, 1978లో జూనియర్ కళాశాలగా అభివృద్ధి చెం దింది. 1989 వరకూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఉండేవి. తరువాత ఉన్నత పాఠశాలను ఎదురుగా ఉన్న ప్రాంగణంలో నూతనంగా భవనాన్ని నిర్మించి తరలించ డంతో జూని యర్ కళాశాల అక్కడే కొనసాగుతోంది. 2014లో ఇదే ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో దానిని ఏర్పాటు చేశారు.

ఇప్పటికీ 1917లో కట్టిన భవనాలే..

హర్రింజ్ మిడిల్ స్కూల్ ఏర్పాటు కోసం అప్పటి ప్రభుత్వం 1917లో కట్టిన భవనాలే ఇప్పటికీ ఉన్నాయి. పైకప్పు కూలిపోతే 1954లో మళ్లీ పైకప్పు వేశారని రికార్డుల ద్వారా తెలుస్తోంది. కాలక్రమేణా మిడిల్ స్కూల్ కాస్తా ఉన్నత పాఠశాలగా, జూనియర్ కళాశాలగా మారింది. అయితే నాటి భవనాల్లోనే జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్‌లో ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 100 మందికి పైగా చదువుతున్నారు. శిథిలమైన కళాశాలను పరిశీలించడానికి వచ్చిన ఆర్అండ్‌బి అధికారులు 2019లో పాత భవనాలను తొలగించి కొత్తవి నిర్మించాలని నివేదిక ఇచ్చారు. అయినా పాలకులు పట్టించుకోలేదు. క్రీడా ప్రాంగణంలో కొంత భాగం ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. కళాశాల గోడలు బీటలు వారాయి. తరగతి గదుల వద్ద పైకప్పు ఒక్కసారిగా కుంగిపోయింది. పెంకులు రాలి పోయాయి. తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పెంకులు రాలిన జూనియర్ కళాశాల భవనం(ఇన్‌సెట్)బీటలు వారి గోడలు



కళాశాల కంప్యూటర్ల రూము దుస్థితి

రాఘవులు విజయం కోసం ప్రచారం

ప్రజాశక్తి - మండపేట

పిడిఎఫ్ అభ్యర్థి డొద్ద వీర రాఘవులు గెలిపించాలని బుధవారం మండపేట మండలం ఏడిద గ్రామంలో ఓటర్లను కలిసి సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు కష్టజీవులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తులని అన్నారు. అలాంటి వ్యక్తులను గెలిపించుకోవడం ద్వారా పేదవాడు గొంతు శాసనమండల్లో వినిపిస్తారన్నారు. గతంలో కూడా పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించుకున్నామని కొంతైనా సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ పరిస్థితుల్లో శాసనమండలి లో మన వాణి వినిపించడానికి ఉద్యోగులు కార్మికులు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు రాఘవులుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బ్రహ్మయ్య, కుసుమ తదితరులు పాల్గొన్నారు



ప్రచారం చేస్తున్న సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి

నిర్వాసితులు నష్టపరిహారం తీసుకోవాలి

కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - మామిడికుదురు

జాతీయ రహదారి 216 రోడ్డు నిర్మాణ భూసేకరణకు సంబంధించి అవార్డు పాసైన భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులు త్వరితగతిన నష్టపరిహారాలను తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని మామిడికుదురు గ్రామంలో 300 మీటర్లు, పాశర్లపూడి గ్రామంలో 200 మీటర్లు మేర నిలిచిపోయిన రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో సంప్రదించి ప్రజా ప్రయోజనం దృష్ట్యా రోడ్డు నిర్మాణం ఆగదని ఇప్పటికే అటు- ఇటు రోడ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని కేవలం స్థానికంగా మాత్రమే నిర్వాసితుల నుండి అభ్యంతరాలు ఉత్పన్నమయ్యాయని ఆయన తెలిపారు. భూములు, స్థలాలు నష్టపరిహారాల కొరకు అవార్డు పాసైన నిర్వాసితులందరూ తమ యొక్క నష్టపరిహారాలను వెంటనే తీసుకోవాలని, తదుపరి ప్రభుత్వం దృష్టికి భూముల విలువ పెంపు డిమాండ్ తీసుకుని వెళ్లి తగు న్యాయం చేకూర్చడానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా రోడ్డు నిర్మాణంలో అడ్డంకిగా ఉన్న గృహాల నిర్వాసితులు రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలనే నెపంతో ఇళ్లకు విలువలను గణించడానికి సహకరించడం లేదన్నారు. ఆ విధంగా చేయడం సరికాదని వెంటనే అంగీకరించి గహాల విలువలు ఆర్అండ్‌బి అధికారుల ద్వారా అంచనాల విలువలు గణించేందుకు సహకరించాలన్నారు. నిర్వాసితులకు ప్రభుత్వపరంగా అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, జాతీయ రహదారి 216 సహాయ ఇంజనీర్ వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, కె.ప్రభాకర్, తహశీల్దార్ సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈదరాడ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. తదుపరి కరవాక లో పర్యా వరణానికి విఘాతం కలిగించే విధంగా చెరువులు ఉన్నాయని ధ్రువీకరించిన జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదే శాల ప్రకారం ఉన్న ఆక్వా చేపల చెరువులు ధ్వంసం చేస్తున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమాలలో ఆర్‌డిఒ కె.మాధవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



216వ జాతీయ రహదారి నిర్వాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ఆప్కోస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎపి కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ (ఆప్కోస్)ను రద్దు చేసి పాత విధానం లో ఉద్యోగులను ప్రయివేటు ఏజెన్సీల పరిధిలోకి తీసుకువచ్చే విధంగా కూటమి ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం నందు బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో అవుట్ సోర్సింగ్ విధానం లో పని చేస్తున్న శానిటరి ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దుర్గా ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ ఆప్కోస్ విధానంలోఅర్హులైనవారితో భర్తీ జరిగేదని అన్నారు. ఈ విధానం రద్దు చేస్తే మళ్లీ ప్రయివేటు ఏజెన్సీలు తమ ఇష్టా రాజ్యంగా అనర్హులతో పోస్టులు భర్తీ చేయడమే కాకుండా జీతాలు చెల్లింపులు, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు ఉద్యోగికి సకాలంలో అందక ఉద్యోగులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు. ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టెందుకు గత ప్రభుత్వం ఉద్యోగులను ఒకే గొడుగు కిందకి తీసుకువస్తూ ఆప్కోస్ ద్వారా నియామకాలు, జీతభత్యాలు జరిగే విధంగా ఏర్పాటు చేసిన ఆప్కోస్ విధానాన్ని రద్దు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసిస్తూ అందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నక్క అరుణ్ కుమార్, సురేష్, నిమ్మకాయల వెంకటేష్, పలివేల రాంబాబు, బుంగా కుమార్, స్వామి, మోర్త భార్గవ్, పలివేల నాగలక్ష్మి, రేవు వెంకటలక్ష్మి లతో పాటు పలువురు పాల్గొన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

మట్టి అక్రమ తవ్వకాలను ఆపాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నం లంకలో దళిత పేటకు ఆనుకుని నిర్వహిస్తున్న మట్టి అక్రమ తవ్వకాలను నిలిపేయాలని కెవిపిఎస్ నాయకుడు డిమాండ్ చేశారు. దళితులు బుధవారం కెవిపిఎస్ సభ్యులకు తమ బాధను విన్నవించారు ఇళ్లను ఆనుకుని మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. బుధవారం లంక దళిత పేటలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిదుర్గారావు పర్యటించి గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసున్నారు నివాసాలకు అనుకుని ఉన్న గోదావరి తీరా ప్రాంతంలో నెల రోజులనుంచి మట్టి అక్రమంగా తవ్వకాలు ను దళారులు యథేచ్ఛగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో, జెసిబిలతో రాత్రి రవాణా చేస్తూ ప్రజా నివాసాలు గల రహదారులులో అతి వేగంగా ట్రాక్టర్లు నడుపుతూ ప్రాణంతక పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు శబ్దాలకు నిద్దుర లేకుండా చేస్తున్నారని అన్నారు. మరో పక్క గోదావరి తీర ప్రాంతంలో మట్టి తవ్వకాలు అధికంగా జరుపటం వల్ల వర్షాకాలంలో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తే మట్టి తవ్విన ప్రాంతమంతా గోతుల మైయమైన కారణంగా వరద జలాలు నివాసాలు లోనికి ప్రవేశించి నీట ములిగే ప్రమాదం ఉందన్నారు. మరో పక్క నివాసలు ప్రాంతంలో ఉన్న సిమెంట్ రోడ్లు లోడు ట్రాక్టర్లు అధికంగా తిరగడం వల్ల ప్రభుత్వం ప్రజల రాకపోకల అవసరార్థం ఏర్పాటు చేసిన చిన్న పాటి సిమెంట్ రోడ్లు బిటలు వారి శిథిలమైయ్యే పరిస్థితి ఉందన్నారు. మట్టి అక్రమ తవ్వ కాలు జరుగుతున్న గ్రామ రెవెన్యూ అధికారులు గాని, పాలక వర్గం నాయకులు గాని పట్టించుకోవడం లేదన్నారు. ట్రాక్టర్లు సౌండ్ కి గ్రామంలో దళిత పేట ప్రజలు బిక్కుబిక్కు మంటూ నిద్దుర లేమి రోజులు వెళ్ళదిస్తున్నామని వెల్లడించారు సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి వెంటనే సంబంధిత మండల తహశీల్దార్‌కు ఫోన్ చేసి లంక దళిత పేటలో జరుగుతున్న అక్రమ మట్టి మాఫియా అరికట్టి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, అలాగే విద్యా, వైద్యం, తాగునీరు. రోడ్లు ఇలా అనేక మౌలిక సమస్యలుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఉద్యమం ద్వారా పరిష్కారం చేసుకుంటామన్నారు. వారితో పాటుగా జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గరావు, తాడి నర్సింహారావు, యల్లమెల్లి ఏడుకొండలు, ముత్తబత్తుల రవి, కొంబత్తుల నాగరాజు, ఆకుమర్తి నరసింహారావు, పవన్ సాయి విపర్తి పండు తదితరులు ఉన్నారు.



పెదపట్నం లంకలో మట్టి అక్రమ తవ్వకాల ఇబ్బందులను కెవిపిఎస్ బృందానికి విన్నవిస్తున్న దళితులు

అంగన్‌వాడీలకు 'జ్ఞానజ్యోతి' శిక్షణ



పి.గన్నవరంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఒ, ఎంపిడిఒలు

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీలకు బుధవారం జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అధికారులు పాల్గొని పలు అంశాలపై వారికి శిక్షణిచ్చారు.

పి.గన్నవరం : జ్ఞాన జ్యోతి శిక్షణలో అంశాలను అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేసి చిన్నారులను బాలి పౌరులుగా తీర్చిదిద్దాలని పి.గన్నవరం ఐసిడిఎస్ సిడిపిఒ వై.విజయ శ్రీ కోరారు. పి.గన్నవరం హైస్కూల్ నందు అంగన్‌వాడీ టీచర్లకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం రెండవ రోజు అయిన బుధవారం ఆమె, ఎంపిడిఒలు పరిశీలించారు. చిన్నారులకు బాల్య దశ నుంచే జ్ఞానజ్యోతి శిక్షణలో విద్యను అంగన్‌వాడీలో బోధించాలని ఎంపిడిఒ కెవి.ప్రసాద్ సూచించారు. చిన్నారుల అభ్యున్నతి కోసం గ్రామాల్లో త్వరలో ప్రారంభమయ్యే ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటు అవుతాయన్నారు. కోర్స్ డైరెక్టర్లుగా ఎంఇఒ-1 కోన హెలిన, ఎంఇఒ-2 సిహెచ్ వీరబ్రహ్మానందం వ్యవహరించారు. సెల్ఫ్-2 విభాగంలో 18,19, 20 తేదీలలో శిక్షణ జరుగుతుండగా సెల్ఫ్-2 లో 22,24,25 తేదీలలో జరుగుతుందన్నారు.

ఆలమూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి జ్ఞానమనే జ్యోతిని వెలిగించడం ద్వారా భావి భారతంలో అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దుదామని ఎంపిడిఒ, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఏ.రాజు అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులలో మండల విద్యాశాఖ అధికారులు భమిడిపాటి అప్పాజీ, ఎస్‌వి సుబ్బరాజు సమక్షంలో ఆయన అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో శిక్షణ పొందిన ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులు టిఎన్‌వి.నాగలక్ష్మి, వై.అరుంధతి తదితరులు మండలంలోని 76 కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య ఆరంభ దశ విద్యా విధానం ఆవశ్యకతను వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంవీవీ రామరాజు, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.వీరరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలమూరు ఎంపిడిఒ రాజు

సర్పంచ్ మృతి గ్రామాభివృద్ధికి తీరని లోటు

ప్రజాశక్తి - పి.గన్నవరం

లంకల గన్నవరం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన సర్పంచ్ పసలపూడి రామకృష్ణ ఆకస్మిక మృతి గ్రామాభివృద్ధికి తీరని లోటని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు అన్నారు. లంకల గన్నవరంలో రామకష్ణ స్వగృహం నందు బుధవారం నియోజకవర్గం సర్పంచ్‌లు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో నియోజవర్గ సర్పంచి సమాఖ్య అధ్యక్షులు ఆడబాల తాతకాపు, మండల సర్పంచ్ సమాఖ్య అధ్యక్షురాలు జాలెం రమణకుమారి, బల్ల శ్రీనివాస్, వై.చిట్టిబాబు, మద్దాల బాబురావు, తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, గెడ్డం మంగాదేవి, గుబ్బల దుర్గా పండు, గుడాల రామారావు, కడి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎల్.గన్నవరం సర్పంచ్ రామకృష్ణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సర్పంచ్‌లు

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి


ప్రజాశక్తి - ముమ్మిడివరం

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు, పరీక్ష కేంద్రాల్లో మౌళిక సదుపాయాలక కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు మువ్వా రామలింగం సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం హాలు నందు బుధవారం జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ సలీం బాషా అధ్యక్షతన "పది పరీక్షల నిర్వహణ" పై సమీక్షాసమావేశం జరిగింది. ఈ సమావేశానికి మువ్వా రామలింగం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. డిఇఒ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 110 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 19,227 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అమలాపురం ఎంజిమున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం కామేశ్వరరావు మాట్లాడారు. అనం తరం పరీక్షల ప్రత్యేక అధికారి రామలింగం పాఠశాల స్థాయి గురువు రొక్కం తాతారావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా ఫిజిక్స్ టీచర్స్ అసోసియేషన్ రూపొందించిన సైన్స్ వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి. హను మంతరావు, అమలాపురం, రామచంద్రపురం డివైఇఒలు జి.సూర్యప్రకాశరావు, పి.రామలక్ష్మణ మూర్తి, డిఇఒ కార్యాలయ ఏడీ నక్కా సురేష్, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బివివి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అధికారులు

కార్టూ'నిజం'



దడ పుట్టిస్తున్న సుంకాలు

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పరిశీలన

ప్రజాశక్తి - అల్లవరం

అల్లవరం గ్రామం లో జరుగుతున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు బుధ వారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వ్యవసాయ పథకాలకు సరైన లబ్ధిదారులను గుర్తించి పథ కాలు వర్తింప చేయుటకు కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం తీసుకు వచ్చామన్నారు. దీని ద్వారా పిఎం కిశాన్ చెల్లింపులు, పెట్టుబడి సాయం, పంటల బీమా, ధాన్యం విక్రయాలు, వ్యవసాయ యాం త్రీకరణ పరికిరాలు పంపిణీ, పంట రుణాల వడ్డీ రాయితీ మొదలగు ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. ఈ నెల 25వ తేదీ లోపు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగ 66,578 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేశారని అన్నారు. అల్లవరం మండలంలో ఇప్పటి వరకు 3,344 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్ వివి.సత్యనారాయణ, వ్యవసాయ విస్త రణ అధికారి యం.శుభ గణేష్, ప్రకృతి వ్యవ సాయ యూనిట్ ఇంచార్జి పాటి సింహాద్రి, గ్రామా వ్యవ సాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు

భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

అ భూముల రీ సర్వేను వేగవంతం చేసి ఈ నెలాఖరు నాటికి గ్రౌండ్ వర్క్ ను పూర్తి చేయాలని ఆర్‌డిఒకె.మాధవి, రెవెన్యూ సర్వే సిబ్బందిని ఆదేశించారు మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారము విఆర్‌ఒలు, విలేజి సర్వెంటలతో మ్యూటేషన్‌పై సమీక్ష నిర్వహించారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమలాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 9 మండలాల్లో 9 గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూముల రీ సర్వే చేపట్టామన్నారు. ముందుగా గ్రామాలలో బౌండరీలను నిర్ధారించామన్నారు. దానిలో ప్రభుత్వ, ప్రయివేటు భూములను గుర్తిస్తున్నామన్నారు తొమ్మిది గ్రామాలలో 15 వేల ఎకరాలలో రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. ఇంతవరకు 5వేల ఎకరాలలో సర్వే పూర్తి అయిందన్నారు. ఒక్కో గ్రామంలో 200 నుంచి 250 ఎకరాలను బ్లాక్‌లు గా విడదీసి ఒక్కో బ్లాక్ కు ఒక్కో టీంను ఏర్పాటు చేశామన్నారు 34 టీములు సర్వే చేస్తున్నాయని అన్నారు గతంలో మాదిరిగా కాకుండా రైతులకు ముందుగా నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో సర్వే చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్యాచార్యులు, డిప్యూటీ తహశీల్దార్ కె.శరణ్య పాల్గొన్నారు

బాబ్జికి ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లా అగ్రిగోల్డ్ యూనియన్ సభ్యులు వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన పచ్చిమాల బాబ్జి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. పశ్చిమాల బాబ్జి(74) ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు ఆయన గతంలో అగ్రిగోల్డ్ ఏజెంట్‌గా పని చేశారని గుర్తు చేశారు. ఖాతాదారులకు రావాల్సిన సొమ్ము విషయంలో న్యాయ సలహాదారునిగా యూనియన్ ఏర్పాటు చేసే విషయంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన మృతి పట్ల జిల్లా అగ్రిగోల్డ్ యూనియన్ సంతాపం తెలియ పరిచింది. కార్యక్రమంలో అధ్యక్షుడు పులపర్తి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేణును సత్కరిస్తున్న లయన్ క్లబ్ సభ్యులు

సర్ సివి.రామన్ స్కూల్ డైరెక్టర్ వేణుకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సర్ సివి.రామన్ స్కూల్ డైరెక్టర్ లయన్ రవణం వేణుగోపాల్ నిర్వహిస్తున్న సర్ సివి.రామన్ స్కూల్ కి వరుసగా మూడు సంవత్సరాలుగా బెస్ట్ స్కూల్ అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ తరపున సర్ సివి.రామన్ స్కూల్ డైరెక్టర్ వేణును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్పర్సన్ లయన్ అనిల్ కుమార్ జైన్, పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ పిఎస్.శర్మ, 316బి డిస్ట్రిక్ట్ క్వెస్ట్ కో-ఆర్డినేటర్ లయన్ జంపన సుమన్ వర్మ, బిల్డింగ్ చైర్మన్ లయన్ సుగ్గి గోపి, లయన్ పెనుమాల చిట్టిబాబు, లయన్ సుధా గణపతి, లయన్ నాగ సుధా కొండ,లయన్ జంగా రాజేంద్ర కుమార్, లయన్ అరిగెల బలరాంమూర్తి, లయన్ గుత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అత్యాచారం నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచ్చినట్లు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. అనాతవరం గ్రామానికి చెందిన పరమట దుర్గాప్రసాద్ (బులి చంటి) అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 15ఏళ్ల బాలికను సోమవారం కిడ్నాప్ చేసి అమలాపురం తీసుకెళ్లి అక్కడ ఒక ఇంట్లో అత్యాచారం చేశాడు. బాలిక అపహరణకు గురైన విషయం తెలుసుకున్న బాలిక తండ్రి ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కె.ప్రసాద్ పర్యవేక్షణలో ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్‌కుమార్ ఎస్ఐ డి.జ్వాలాసాగర్ దర్యాప్తు తచేవారు. బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిపై పోక్సో, అత్యాచారం కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

గొలుసు చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కాజులూరు

ఈ నెల 8న కోలంకలో వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించిన నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. కోలంక శివారు హైస్కూల్ వద్ద నిందితులు కొడగాల వీరబాబు, కూనపురెడ్డి నారాయణరావులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు కాసుల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆయన తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో చిక్కుకుని గాయపడిన మహిళ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని లొల్ల గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మీకాంతం ఈనెల 14న రాత్రి 9 గంటల సమయంలో కిరాణా కొట్టులో ఉన్న పెట్రోల్ కింద పడటంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఆమెను పెద్ద కుమారుడు రక్షించే ప్రయత్నం చేశాడు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ కాలిన గాయాలయ్యాయి. ఇరువురు అప్పటి నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం రాత్రి పరిస్థితి విషమించడంతో లక్ష్మీకాంతం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

కోడి పందేల శిబిరంపై దాడులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామం పోలవరం కాలువ గట్టు వద్ద నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై గొల్లప్రోలు పోలీసులు బుధవారం మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.9,050 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

200 బస్తాల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో విజిలెన్స్ అండ్ ఫోర్స్ వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాల్లో బుధవారం తనిఖీలు చేపట్టారు. గొల్లప్రోలు మెయిన్ రోడ్ లో గల గ్రోమోర్ ఎరువుల మందుల షాపుపై దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.3.60 లక్షల విలువైన 200 బస్తాల ఎరువులను సీజ్ చేశారు. 6ఎ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిఐ నాగవెంకటరాజు, ఎఐ మధుసూదన్, గొల్లప్రోలు వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, తూనికలు కొలతలు అధికారి సరోజిని, వల్లి, లోవరాజు అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం జెడ్.రాగంపేట శివారు చక్రవర్తినగర్ ఎదురుగా జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు బైక్‌పై ప్రయాణిస్తున్న వారిని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. నక్కిరెడ్డి దుర్గారావుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

డిఆర్ఒ సీతారామమూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి 31 లేదా ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని, వీటిని పగడ్బంధీగా నిర్వహించాలని డిఆర్ఒ టి.సీతారామమూర్తి అన్నారు. మంగళవారం డిఆర్ఒ కార్యాలయంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 50 కేంద్రాల్లో 7,306 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 21 కేంద్రాల్లో 4,802 మంది విద్యార్థులు హాజరు అవుతారన్నారు. పదో తరగతి పరీక్షలకు 29 కేంద్రాల్లో 2,504 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. మార్చి 17 నుంచి మార్చి 31 లేదా ఏప్రియల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ఐదు ఫ్లయింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎం.మురళీకృష్ణ, జిల్లా పాఠశాల విద్యా అధికారి కె.వాసుదేవరావు, ఎంవిఐ జి.రామనారాయణ్, వైద్యాధికారి పి.జాన్సన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామమూర్తి

జ్ఞాన బీజాలు బాల్యంలోనే నాటాలి

ప్రజాశక్తి-కడియం

బాల్యంలోనే జ్ఞాన బీజాలు నాటాలని సర్వశిక్ష ఎఎంఒ గౌరీశంకర్ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులను గౌరీ శంకర్, డైట్ కాలేజ్ లెక్చరర్ డివివి.సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. కడియం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 83 మంది అంగన్‌వాడీ టీచర్లు శిక్షణ పొందుతున్నారని ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ అధ్యక్షత జరిగిన హిందీ భాషాదినోత్సవంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్లు వై.వీరరాఘవకుమారి, టి.సత్యకళ్యాణి, కె.భారతి, స్టాఫ్ కార్యదర్శి జి.సత్యనారాయణ, జ్ఞానజ్యోతి ఆర్‌పిలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న గౌరీ శంకర్

అరుదైన చెట్టు... రేటు అదిరేట్టు...

ప్రజాశక్తి-కడియం

దేశ నర్సరీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన కడియం నర్సరీ రైతులు ప్రపంచ నర్సరీ రంగంతో పోటీ పడేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటివరకు విదేశాల్లో ఉండే ప్రత్యేకమైన మొక్కలకు సంబంధించిన గింజలు, దుంపలు లేదా అంట్లు వంటి వాటిని మాత్రమే ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడ వాతావరణానికి అనుకూలంగా పెంచి ఉత్పత్తి చేసేవారు. ఇదంతా వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని. కాని ఇప్పుడు నేరుగా విదేశాల నుంచి పెద్ద పెద్ద వృక్షాలనే ప్రత్యేక కంటైనర్లు ద్వారా నర్సరీలకు తీసుకొచ్చి అమ్మకానికి పెడుతున్నారు. అలాంటి అరుదైన చెట్లు ఇప్పుడు తాజాగా కడియపులంక శ్రీ శివాంజనేయ నర్సరీలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా నర్సరీ అధినేత మల్లు పోలరాజు మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఈ చెట్లు తమ నర్సరీకి చేరాయన్నారు. విదేశాల నుంచి ప్రత్యేక కంటైనర్లో షిప్‌ల్లో చెన్నయ్‌కు వచ్చాయన్నారు. ఇవి వచ్చేందుకు 75 రోజులు పట్టిందన్నారు. చెన్నయ్ నుంచి తమ నర్సరీకి తీసుకొచ్చామన్నారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయిస్తున్నారని పోలరాజు తెలిపారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుతున్నారని, వీటి వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉండొచ్చన్నారు. ఒక్కొక్క చెట్టు రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకూ ఉంటుందన్నారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పూలు పూస్తాయని తెలిపారు. దీనిని 'సిల్క్ ఫ్లోస్ ట్రీ' అంటారని, దీని శాస్త్రీయ నామం చోరీరిసియా స్పెషఓసా అని తెలిపారు. ఈ మొక్కలు కడియం నర్సరీలతో పాటు ఇటీవల హైదరాబాదు సమీపంలో 150 ఎకరాల్లో ఏర్పాటు చేసిన పార్కులో కూడా ఉన్నాయని నర్సరీ అధినేత మల్లు పోలరాజు తెలిపారు.



విదేశాల నుంచి తీసుకొచ్చిన మొక్కలతో నర్సరీ రైతు పోలరాజు

అంగన్‌వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ

చాగల్లు : అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆరు రోజులు శిక్షణలో భాగంగా బుధవారం చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంఇఒ యు.గురు నాథం శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి పిల్లల అభ్యాసన నైపుణ్యాలు పెంపొందించుకోవడం కోసం ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. మొత్తం 54 మంది అంగన్ వాడీలకు శిక్షణ ఇవ్వడానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ పద్మావతి, శిరీష, ఎడ్యుకేషన్ శాఖ నుంచి పిల్లి శ్రీనివాసమూర్తి, జె.నాగరాటాలు, విజవి.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా దర్శకుడు విశ్వనాథ్ జయంతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ జయంతిని ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కె విశ్వనాథ్ అభిమాని మచ్చ కుమార్ రాజా సారథ్యంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ చేతులమీదుగా కె విశ్వనాథ్ స్మారక కళా సేవా పురస్కారాలను 11 మందికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌విివి.గురుస్వామి, ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ, ఇంద్రజాలకుడు శ్యామ్ జాదూగర్, గుర్రాల నాగేశ్వరావు, అన్నపూర్ణ, సూర్య చంద్రరావు, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** సీనియర్ పాత్రికేయుడు జగత శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు) పురస్కారం అందుకున్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు బుధవారం సాయంత్రం గజవాహనంపై లక్ష్మీశ్రీనివాసుడు దర్శన మిచ్చారు. యాత్రికులు ఊరేగింపులో పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కాకరపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు విద్యార్థులకు హిందీ భాష ఆవశ్యకతను వివరించారు. హిందీ భాషా ప్రవీణ్యంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సుల్తానా, సంస్కృతం ఉపాధ్యాయులు రమాదేవి, పీడీ సుందర్ జేమ్స్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - పెరవలి

రైతులకు పిఎం కిసాన్ 19వ విడత బ్యాంక్ ఖాతాల్లో రూ.2వేల నగదు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 24న జమ చేస్తుందని, ఈ మేరకు ఇకెవైసి చేయించుకోవాలని మంత్రి దుర్గేష్ తెలిపారు రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతలగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. ఈ నెల 24లోపు ఇకెవైసి చేయించుకున్నవారికి మాత్రమే పిఎం కిసాన్ డబ్బులు జమవుతాయని తెలిపారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు.

118 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అంకంపాలెం గ్రామంలో బుధవారం శ్రీ పాండురంగ స్వామి ఆలయం నందు శ్రీ సత్య సాయి సేవా సమితి నేతత్వంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం ఉచిత కంటి వైద్య సేవాశిబిరం నిర్వహించారు . శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని 118 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో పాటు 29 మందికి కళ్ళజోళ్లు పంపిణీ చేసి నలుగురిని శస్త్ర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి సిఫార్సు చేశారు

రహదారికి మరమ్మతులు


ప్రజాశక్తి - ఆలమూరు

మూలస్థానం, చొప్పెల్ల ఆర్‌అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు రూ. 30 లక్షల అంచనాతో పనులు చేపట్టినట్లు ఎఇ వి.వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ రహదారి సుమారు మూడు కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్నట్లు తెలిపారు. ఇందులో సుమారు ఒక కిలోమీటర్ మేర పూర్తిగా దెబ్బ తినగా ప్రస్తుతం వెట్ మిక్స్ తో భారీ గోతులను పూడ్చివేత జరుగుతున్నట్లు అనంతరం తారు రోడ్డు పనులు జరుగుతాయన్నారు. మిగిలిన రెండు కిలోమీటర్లు గోతులు పూడ్చివేత పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుడు ఆలయంలో మాఘ మాసం, ఆదివారం సంకటహర చతుర్థి రోజున శ్రీ వరసిద్ధి వినాయక స్వామి (పెన్నులు)తో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విధంగా పూజించిన పెన్నులను బుధవారం స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు దరణాల రామకృష్ణ , ఎంపిటిసి సభ్యులు సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, ఆలయ అర్చకులు, వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ పాల్గొన్నారు.



పెన్నులు అందుకుంటున్న విద్యార్థులు